# హరిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా హరితోత్సవం

తుర్కపల్లి, జూన్19 : హరిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని తిరుమలాపురంలో గ్రామస్తులతో కలిసి హరితోత్సవంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు అటవీ భూముల్లో నాటిన మొక్కల వివరాలను ప్రభుత్వ విప్‌కు వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సీమాంధ్ర పాలనలో అడవులు ధ్వంసమై పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడిందన్నారు. ఫలితంగా రాష్ట్రంలో కరువు కాటకాలతో అల్లాడిందన్నారు. రైతులు వ్యవసాయ భూములను వదిలి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం చేపట్టడంతో అడవులు పూర్వవైభవాన్ని సంతరించుకుంటున్నాయన్నారు. హరితహారం ద్వారా ప్రతియేటా విరివిగా మొక్కలు నాటడంతో పాటు గ్రామానికో నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటుతో పాటు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడంతో అవి ఏపుగా పెరిగాయాన్నారు. దాంతో గ్రామాలు హరితమయంగా మారి ఆహ్లాదం పంచుతున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, డీఆర్‌ఓ ఉస్సేన్, సర్పంచ్ నామసాని సత్యనారాయణ, ఏపీడీ శ్యామల, డీపీఓ సునంద, తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఉమాదేవి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఏపీఎం యాదగిరి, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భాస్కర్‌నాయక్, శ్రీశైలం, బాలకృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.


రాజాపేట : బొందుగులలో మొక్క నాటుతున్న ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్

## గుండాలలో..

గుండాల : మండల కేంద్రంలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ తాండ్ర అమరావతీశోభన్‌బాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో గ్రామాలు సస్యశ్యామలంగా మారాయని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


గుండాల : మొక్క నాటుతున్న ఎంపీపీ అమరావతీశోభన్ బాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్


బొమ్మలరామారం : మొక్కలు నాటుతున్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ సరిత

## ఆలేరు రూరల్‌లో..

ఆలేరు రూరల్ : మండల వ్యాప్తంగా హరితోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ సలీం, సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వంగాల శ్రీశైలం, బండ పద్మా పర్వతాలు, బక్క రాంప్రసాద్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం), జూన్ 19 : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా హరితోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ భూములు, ప్రధాన రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మాశ్రీశైలంగౌడ్, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి, సర్పంచ్‌లు రమేశ్‌గౌడ్, సత్తయ్యగౌడ్‌తోపాటు ఏపీఓ రమేశ్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో సర్పంచ్ కర్రె వెంకటయ్య, మహబూబ్‌పేటలో జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. బాహుపేటలో సర్పంచ్ కుండె పద్మ, ఏపీఓ ఎర్ర నారాయణ పాల్గొని మొక్కలు నాటారు.

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామంలో సర్పంచ్ పూడూరి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో హరితోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ సరిత, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : రైతువేదిక వద్ద మొక్క నాటుతున్న ఏఈఓ మనీషా


సంపత్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## పనిచేసే వారికి గుర్తింపు వస్తుంది : డీసీసీబీ చైర్మన్

ఆలేరు, జూన్ 19 : పార్టీలో పని చేసేవారికి అవకాశం తప్పక దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణానికి చెందిన దయ్యాల సంపత్‌కు బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని యాదగిరిగుట్టలోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు వెంకటేశ్, వెంకటయ్య, అనిల్, అజయ్, నాయకులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

యాదగిరిగుట్ట, జూన్19 : రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో సోమవారం ఉదయం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కరీంనగర్ జిల్లాలోని ఎన్‌టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన కుమ్మరికుంట సాయిరాం(22) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. ఉదయం వంగపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు.

## ఎస్‌హెచ్‌ఓగా విధుల్లో చేరిన ట్రైనీ ఐపీఎస్

బొమ్మలరామారం, జూన్ 19 : ఐపీఎస్‌గా ఎంపికైన శివం ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రలు కాపాడడానికి కృషి చేస్తానన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఆలేరు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


నార్మాక్ పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, నార్మాక్ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జూన్19 : పాల ఉత్పత్తిలో ఆలేరు నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తున్నదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో మదర్ డెయిరీ ఆధ్వర్యంలో రోజుకు 80 వేల లీటర్ల పాల సేకరణ జరిగితే అందులో ఆలేరు నియోజకవర్గం నుంచే 40 వేల లీటర్ల పాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లిలో నార్మాక్ డెయిరీ పాల సేకరణ కేంద్రాన్ని చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నార్మాక్ పరిధిలో గతేడాది కేవలం 40 వేల లీటర్ల మాత్రమే ఉత్పత్తి అయ్యేదని, ఈ ఏడాది పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని చెప్పారు. 25 లీటర్లు పాల ఉత్పత్తి చేసే రైతుకు లీటర్‌కు రూ. 2, 50 లీటర్ల పాలను ఉత్పత్తి చేసే రైతుకు రూ.3 నగదు ప్రోత్సాహకం ఇస్తున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, నార్మాక్ డైరెక్టర్ కందాల అలివేలు, పాల సంఘం చైర్మన్ కల్లేపల్లి శ్రీశైలం, సర్పంచ్ కానుగు కవిత, ఉప సర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మానిక, డైరెక్టర్లు పాల్గొన్నారు.


యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

# ఉచిత అంబులెన్స్ పేరుతో బీర్ల నయా దందా

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీర్ల అయిలయ్యపై వెంకటయ్య ఫైర్

యాదగిరిగుట్ట, జూన్ 19 : నిరుపేదలకు సేవలందిస్తున్నామని చెబుతూ ఉచిత అంబులెన్స్ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీర్ల అయిలయ్య నయా దందాకు తెర తీసినట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆరోపించారు. బీర్ల ఫౌండేషన్ పేరుతో ఉచిత అంబులెన్స్ సర్వీస్ అంటూ సర్కార్ దవాఖానకు వెళ్లాల్సిన రోగులను ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ వసూళ్లకు పాలు పడుతునున్నారని పేర్కొన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో మీడియాతో మాట్లాడారు. ఆయన అంబులెన్స్ దందా రికార్డు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిందని, ఆలేరు ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. రోగులతో రాజకీయాలు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ దవాఖానలతో కుమ్మక్కై కమీషన్ల పేరుతో రోగులకు నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రజాసేవ అంటూ చెప్పుకుంటున్న బీర్ల అయిలయ్య ఓట్ల కోసమే అంబులెన్స్ సర్వీస్ అంటూ ఆయన మాటల్లోనే బట్టబయలైందని తెలిపారు. బీర్ల అయిలయ్య పెట్టిన అంబులెన్స్, ఆయన పెట్టిన డ్రైవర్లు ఉండగా, ఆయనకు తెలియకుండానే ప్రైవేట్ ఆస్పత్రుకు రోగులను ఎలా తీసుకెళ్తున్నారో ఆలేరు ప్రజలకు చెప్పాలన్నారు. ఆలేరుకు చెందిన ఓ వ్యక్తితో మాట్లాడిన సంభాషణ చూస్తే కురుమ కులానికే కలంగా ఉందన్నారు. సిగ్గులేకుండా ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అంబులెన్స్ అవినీతి దందాకు సంబంధించి పూర్తి వివరాలున్నాయని, అవన్నీ బహిర్గతం చేస్తామన్నారు. రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, చొల్లేరు సర్పంచ్ బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు చంద్రం, క్రాంతి, మహేశ్, రజినీకాంత్, ప్రవీణ్, సదానందం, రాజు పాల్గొన్నారు.

# ప్రజాసేవ పేరుతో బీర్ల ఐలయ్య దోపిడీ : మున్సిపల్ చైర్మన్


సమావేశంలో మాట్లాడుతున్న శంకరయ్య

ఆలేరు, జూన్ 19 : ప్రజాసేవ పేరుతో నిరుపేదల రక్తం తాగుతున్న బీర్ల ఐలయ్యకు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్యను విమర్శించే స్థాయి లేదని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య విమర్శించారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ పేరుతో ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య కార్పొరేట్ ఆస్పత్రులకు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారిని సంప్రదించిన రోగులను ప్రైవేట్ హాస్పిటల్ పాలు చేసి వారి నుంచి పైసలు దండుకొని కమిషన్ల దందాకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇదేమిటని ప్రశించిన ప్రభుత్వ వైద్యుడు చిమ్మి శివకుమార్‌పై అక్రమ కేసులు పెట్టడంతోపాటు ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేయించి బెదిరింపులకు గురి చేస్తున్నాడని అన్నారు. బీర్ల ఐలయ్య బెదిరింపులకు భయపడేది లేదన్నారు. తొందర్లోనే బీర్ల ఐలయ్య అవినీతి భాగోతం బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కురుమ సంఘం నాయకుడు, ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, దయ్యాల సంపత్, బోడపట్ల రాజు, బోడ మహేశ్ పాల్గొన్నారు.